# ఎంత దారుణం....! ఎంత రాక్షసత్వం....!

కారిడార్‌లో "నాయిస్‌క్రౌడ్" ని తప్పించుకుంటూ విసవిసగా అడుగులేసిందామె. అంత ఫోర్స్‌గానూ స్వింగ్‌డోర్స్ తెరుచుకుని — వెంటనే వాటంతటవి మూసుకున్నాయి ప్రొఫెసర్ కృష్ణమోహన్.....షర్ట్ ఖాళీ.... అతని బుర్ర సబ్జెక్ట్ లాగే! ..

బాస్టర్డ్! ఏస్కేపిస్ట్! ...ఎస్! అతనింటికి వెళ్ళాలి.

షూట్ చేసి పారేయాలి .... ముక్కలు ముక్కలుగా నరికేయాలి.

"మిస్ రేఖా!"

చివ్వున వెనక్కి తిరిగింది.

మరుక్షణంలో బద్దలవబోయే అగ్ని పర్వతంలా వుందామె మొహం!

"కృష్ణమోహన్ లేడా?"

కళ్ళల్లో ప్రతీకార జ్వాలలు.

"ఏమయింది రిజల్టు?"

షాకింగ్ యెక్స్‌ప్రెషన్!.

"....యెక్స్‌ట్రీమ్లీ సారీ....రేఖా!..."

"ఓహ్! అంకుల్!" రెండు చేతుల్తో తల పట్టుకు కూలబడింది.

కారిడార్లో గోల! తుఫానులో కెరటాల ధ్వని!

---

## కూరతగా

- భానుశ్రీ

---



"రేఖా! అవతలికి పద" కంఠంలో అనునయం.

వెనకాలే అడుగులేసింది. కారిడార్ దాటి ఆవరణలో అడుగు పెట్టారు.

"ఏమంటాడు మీ గురుడు?"

"తను నమ్మిన సిద్ధాంతం 'శాడిజం' అని మరోసారి నిరూపించుకున్నాడు."

"నిజం!" కంఠంలో ఆతృత. "ఈజ్ హి సో రూడ్?"

రేఖ నవ్వింది. వ్యంగ్యంగా, కసిగా ఆక్కడ లేని కృష్ణమోహన్ నరాల్లో నెత్తురు చల్లబడిపోయేలా నవ్వింది.

"ఎందుకంత ఆవేశం?" వీపుమీద తడుతూ అన్నాడు.

పొడవాటి చెట్లమధ్య, తారురోడ్డుమీంచి నడుస్తున్నారు.

"అంకుల్....మా ప్రొఫెసర్ కృష్ణమోహన్ - ది గ్రేట్ - ఇప్పటికి పది పుస్తకాలు పబ్లిష్ చేశాడు."

"ఊఁ...."

"రేపు డిశంబరులో "పంఘం దిగజారుతున్న మానవత్వపు విలువలు" అన్న "మాస్టర్ పీస్" ఒకటి పబ్లిష్ కాబోతూంది."

"ఊఁ...."

"'మోరల్ సైన్స్-స్పెషలైజ్ చేశాడు. పదిమంది రిసెర్చి స్టూడెంట్స్‌ని గైడ్ చేస్తున్నాడు ..."

"ఇంకా .. అందమయిన క్వార్టర్, పూల మొక్కలు, ఇద్దరు పిల్లలు, పెళ్ళాం, కారు, కుక్క, పిల్లి. నాన్సెన్స్

వాటీజ్ దిస్?" విసుగ్గా అన్నాడు.

'అన్నీ వున్నాయి....బుర్ర తప్ప!....'

"చెప్పు....విషయం చెప్పు...."

"మరో రెండు నెలల్లో.... "హ్యూమానిటీ అండ్ హైథింకింగ్" మీదలెక్చర్లివ్వడానికి హార్వర్డ్ వెళ్ళబోతున్నాడు."

"వ్చ...."

"వస్తున్నాను అంకుల్" మలుపు తిరిగి బోటనీ డిపార్ట్‌మెంట్ ఆవరణలో పూల మొక్కల మధ్యనించి నడుస్తున్నారు.

"అతనికి నువ్వంటే ఎలాంటి అభిప్రాయముండేది?"

"మంచి అభిప్రాయమే!" అందంగా వున్న ఒక పువ్వు తెంపుతూ అంది.

"ఫస్ట్ క్లాస్ ఇచ్చేడు కదూ!"

"వాడివ్వలేదు. నేను కష్టపడి సిన్సియర్‌గా తెచ్చుకున్నాను" గట్టిగా అంది.

"మొత్తానికి ఫస్ట్ క్లాస్ స్టూడెంట్‌వి.... అన్నివిధాలా నన్ను ప్రోత్సహించే బాధ్యత అతనికుంది."

"అవును ఏవిధంగానూ నా ఉత్సాహాన్ని చిత్రవధచేసి చంపే హక్కు అతనికి లేదు" ఉద్రేకంగా అంది.

"అయితే స్టూడెంట్స్ ఎక్కువయి


ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గలవారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సుతో నే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి.

GAUTAM CHIKITSALAYA
(S-DD)
P.O.) KATRI SARAI (GAYA)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవపర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడివద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ బోగ్‌రోడ్, మద్రాసు-

పోయారేమో!" డిపార్ట్‌మెంట్‌లోకి అడుగు పెట్టేరు.

"అవును. ఉన్న స్టూడెంట్స్ అంతా అతనికిందే చేస్తున్నారు."

"ఈజిట్! సో ఇంటరెస్టింగ్ ఫెలో?"

"నాన్సెన్స్! డిపార్ట్‌మెంట్‌లో మరో పి. హెచ్ డి. హోల్డర్ లేక!"

ప్రొఫెసర్ చంద్రశేఖర్! హెడ్డాఫ్ ది డిపార్ట్‌మెంట్!

లోపలికి అడుగుపెట్టి కాలింగ్ బెల్ నొక్కేడు "కమాన్, సిడౌన్."

"సర్!" స్వింగ్‌డోర్ సగం తెరిచి పట్టుకుని బుర్ర లోపలికి పెట్టేడు ప్యూన్!

"రెండు కాఫీలు కావాలి."

స్వింగ్ డోర్స్ మూసుకున్నాయి.

"ఊఁ అవునుమరి! అంత హెవీ లోడ్ ఉంటే తీసుకోవడానికి అవకాశం ఉండదు."

"తీసుకుంటానన్నా వాడిదగ్గర చేరేదెవరు?"

ప్రశ్నార్థకంగా మొహం పెట్టాడు.

మీకు తెలీదా? రామకృష్ణగారికి ఈసారి పి. హెచ్ డి. వచ్చింది.

"ఓ....ఎస్.... ఎస్.... అతను గైడ్ చెయ్యొచ్చుకదా!"

"అతనే చెయ్యాలి. అతని గైడెన్స్ కింద చెయ్యాలనే ఇన్నాళ్ళాగేను."

ఫ్లాస్కులో కాఫీ తెచ్చి రెండు కప్పుల్లో పోసి వెళ్ళిపోయాడు ప్యూన్.

"అతనొప్పుకోలేదా?" ఒక కప్పు ఆమెవైపు తోస్తూ అడిగాడు.

"పి. హెచ్ డి. వస్తే నేనే అతని మొదటి స్టూడెంట్ ననేవాడు. ఇప్పటికీ అదే అంటున్నాడు."

"మరి....?"

కాఫీ కప్పు కింద పెట్టి సూటిగా చూసింది. ఆమె కళ్ళలో దైన్యం!

"ప్రొఫెసర్ కృష్ణమోహన్. ది గ్రేట్. నన్ను తన విద్యాలయ ప్రాంగణంలో అడుగు పెట్టనివ్వలేదు."

"కృష్ణమోహనా? .... అతనికేం సంబంధం?"

"హెడ్ సర్ హెడ్. "హెడ్ లెస్" హెడ్!. ఇంజ్యూరియస్ హెడ్‌తో బాడీ అంతా యెలా పని చేస్తుంది చెప్పండి?" గట్టిగా అంది.

.... .... ...."

"సారీ ఫర్‌మై రూడ్‌నెస్!" టేబుల్ మీద వున్న ఫామ్ తీసుకుని దానివైపు చూస్తూ అంది. "అంకుల్ ఒక విషయం స్పష్టంగా చెప్పండి. రీసెర్చిలో జాయినవడానికి కావలసినక్వాలిఫికేషన్స్ యేమిటి?"

".... .... .... .... ...."

"పోనీ కనీసం నాకు లేనివేమిటో చెప్పండి."

".... .... .... .... ...."

"పోనీ దీనికున్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఏమిటి?"

జవాబు లేదు. సాలోచనగా ఆమెవైపే చూస్తున్నాడు ప్రొఫెసర్ చంద్రశేఖర్!

"హాఁ మీరు చెప్పలేరు. నాకు తెలుసు అసలుంటేగా చెప్పడానికి! వున్న మెరిట్స్ ఇంటరెస్ట్‌లు పనికిరావు. ఇది కేవలం సబ్జెక్టివ్ — అంతే! హెడ్ ఇష్టాయిష్టాల మీద ఆధారపడి వుంటుంది. దట్సాల్! కేవలం ఒకడి ఇష్టం అయిష్టంమీద మరొకడి లైఫ్.... బంగారు భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది." ఆమె కంఠంలో బాధతో కూడిన సన్నని ఒణుకు.

ఒక్క నిమిషం నిశ్శబ్దం!

"వెల్ రేఖా! వై డోంట్యూ ట్రై అనదర్ యూనివర్శిటీస్? ఇక్కడే చెయ్యాలని నీకు మాత్రం ఎందుకంత పంతం? ఎలాగో కష్టపడి వాడికింద జాయినయినా ఇంక నువ్వు లైఫ్‌లో పూర్తిచేయగలవా? వీడు కాకపోతే మరొకడు"

చిన్నగా నవ్వింది రేఖ.

"ఆ విషయం నాకు చెప్పాలా అంకుల్. కాని....కాని .... దానిక్కారణం....తల్చుకుంటుంటే నా మైండ్‌లో నరాలు చిట్లిపోతాయేమో అని భయంగా వుంది" గట్టు దాటి రావాలని ప్రయత్నిస్తున్న ఆవేశపు అలలు.

"ఏమిటో" కంఠంలో ఆతృత.

చేతిలోని ఫామ్ మధ్యకి చింపుతూ అంది రేఖ.

"అతను మీ నెయిబరేనా?"

"అవునూ...."

"నేను మీ యింటికి వచ్చి గంటల తరబడి. రోజుల తరబడి గడిపే విషయం అతనికి తెలుసు."

"అయితే....?"

డీప్‌గా చూసింది రేఖ.

"ఆంటీకి, మిసెస్ కృష్ణమోహన్‌కి ఈ మధ్య యేదో చిన్న కూర విషయంలో పెద్ద దెబ్బలాట జరిగిన విషయం మీకు తెలీదన్నమాట!...."

వెలగలేదతని బుర్ర. వెలిగింతర్వాత విసిరేసినట్టు తుళ్ళిపడ్డాడు. షాక్‌కి. కుర్చీలో వెనక్కి వాలిపోయాడు ప్రొఫెసర్ చంద్రశేఖర్!.... ఈ జిట్టూ!?.

"వాటేనేంటీ క్లైమేక్సిటీజ్?...."

వెనక్కివాలి కళ్ళు మూసుకుంది రేఖ. నిశ్శబ్దం వరదలా పొంగుతోంది.

ఆమె ముందు ముక్కలు ముక్కలుగా పడివుంది రీసెర్చ్ అప్లికేషన్ ఫామ్! ●